# 202

**I**

Total No. of Questions– **16**

Total No. of Printed Pages– **4** **Regd. No.**

**Part II**

**TELUGU**

**Paper II**

**(Second Language)**

***Time : 3 Hours*** ***Max. Marks : 100***

సూచన: (1) ప్రశ్న పత్రం ప్రకారము వరుసక్రమంలో సమాధానాలు వ్రాయాలి.

(2) ఒక్క మార్కు జవాబులను కేటాయించిన ప్రశ్నల క్రింద వరుసక్రమంలో వ్రాయాలి.

**I.** ఈ క్రింది పద్యాలలో **ఒకదానికి** ప్రతిపదార్థ తాత్పర్యాలను వ్రాయండి. 1×8=8

(1) ఏమో నా హృదయంబు నిన్నుఁగని యిట్లే చాపమందానమై
భామాసన్నిధి నుబ్బుచున్నయది నీ బాణప్రతాపంబు ని
స్సీమంబే నొక కొంతసే పిచట నుజ్జృంభించి రాఁజేయుమా
నామీద న్నిగుడింపుమా నిశిత నానా క్రూర నారాచముల్.

(2) గ్రామ కుటీర కోటులను కాపురముండెడు కర్షకాళికిన్
సేమము గోరి వెంట నెనశింపగజేయు ని రక్షరాన్యతన్
శ్రామిక శ్రేయ సాన్పద విచారణ భావము రెక్కొనం భవ
ద్గ్రామమునందు నిల్పవలె ధార్మిక లైబ్రరి, పాఠశాలయున్.

**II.** ఈ క్రింది వానిలో **ఒకప్రశ్నకు 20** పంక్తులలో సమాధానం వ్రాయండి. 1×6=6

(1) నిగమశర్మకు అక్క చెప్పిన హితవు ఏమిటి?

(2) దైన్యభరితమైన బాలజీతగాని జీవనాన్ని కవి వర్ణించిన తీరు తెలపండి.

**III.** ఈ క్రింది వానిలో **ఒకప్రశ్నకు 20** పంక్తులలో సమాధానము వ్రాయండి. 1×6=6

(1) యజమాని తనను నిర్లక్ష్యం చేస్తున్న వైనాన్ని, పూర్వ వైభవాన్ని ఎద్దు ఏవిధంగా వివరించింది?

(2) నాలుగు తెలుగు జాతీయాలను ఉదాహరణల సహాయంతో వర్ణించండి.

**IV.** క్రింది వానిలో **రెండు ప్రశ్నలకు 15** పంక్తులలో సమాధానం వ్రాయండి. 2×4=8

(1) 'పైపంట' నాటిక నామ సార్థక్య మెట్టిది?

(2) కొమరయ్య పాత్ర స్వభావాన్ని వివరించండి.

(3) ఎక్కడి గొంగళి అక్కడనే నాటికలో అవినీతి తీరుతెన్నులను రచయిత ఎలా వివరించాడు?

(4) రైతు ఆర్థిక పరిస్థితులను పేర్కొనండి.

**V.** క్రింది వానిలో **రెండింటికి** సందర్భ సహిత వ్యాఖ్యలు వ్రాయండి. 2×3=6

(1) ఏమిటికింతవంత తరళేక్షణ.

(2) సాలగ్రామఖనిం జనించునెకదా జాత్యల్ప పాషాణముల్.

(3) రాత్రికి వచ్చిన చుట్టంలా తిష్టవేస్తుంది తీరిగ్గా.

(4) దానికి చిల్లులెన్నో లెక్క పెట్టావా?

**VI.** ఈ క్రింది వానిలో **రెండింటికి** సందర్భ సహిత వ్యాఖ్యలు వ్రాయండి. 2×3=6

(1) చిలుకాగోరింకలోలె హాయిగా వుండొచ్చు.

(2) ఎత్తెడూవద్దు, ఎత్తుబారమూవద్దు.

(3) వెరీగుడ్, నిజాయితీ అంటే అట్లా వుండాలి.

(4) ఇదేదో మంత్రలోకంలా వుంది.

**VII.** క్రింది వానిలో **రెండింటికి** సంక్షిప్త సమాధానాలు వ్రాయండి. 2×2=4

(1) సత్యభామను కృష్ణుడు ఏ విధంగా ఓదార్చాడు?

(2) పసివాడిపై కురిసే వర్ష స్వభావాన్ని తెలపండి.

(3) భరత ఖండపు కీర్తిని ప్రస్ఫుటం చేయడానికి ఏమి చేయాలి?

(4) పశువులు కాయడంలో బాలజీతగాడు ఎదుర్కొన్న కష్టాలేమిటి?

**VIII.** క్రింది వానిలో **రెండింటికి** సంక్షిప్త సమాధానాలు వ్రాయండి. 2×2=4

(1) గోలకొండ పట్టణములోని పరిశ్రమలు ఏవి?

(2) గోదావరి నదిని గూర్చి బాపిరాజు చేసిన వర్ణన ఎటువంటిది?

(3) విదేశాలలో స్థిరపడిన తెలుగువాళ్ళు తమ సంస్కృతిని ఎలా కాపాడుకుంటున్నారు?

(4) డిక్టేటర్ చిత్రంలోని అంత్యోపాన్యాసం సారాంశం ఏమిటి?

**IX.** ఈ క్రింది ప్రశ్నలన్నింటికీ **ఒక** వాక్యంలో సమాధానములు వ్రాయండి. 6×1=6

(1) పురారి అనగా ఎవరు?

(2) పాండురంగ మాహాత్మ్యంలో ఏ క్షేత్ర మహిమను వర్ణించడమైనది?

(3) 'చిత్ర భారతం' అంకితం పొందినది ఎవరు?

(4) గొలుసులో బలమైన దేమిటి?

(5) 'ఫ్రీవర్స్ ఫ్రంట్'ను స్థాపించినదెవరు?

(6) 'పల్లెటూరి పిల్లగాడా!' .... గేయ రచయిత ఎవరు?

X. క్రింది ప్రశ్నలన్నింటికి ఒక్క వాక్యంలో సమాధానములు వ్రాయండి. 6×1=6

(1) చార్మినార్‌ను ఏ సంవత్సరంలో నిర్మించారు?

(2) 'తెనాలి కథాత్రయం' లోని రచయిత లెవరు?

(3) విశ్వం పూర్తి పేరు ఏమిటి?

(4) ఉడుము ఏ జాతికి చెందిన జంతువు?

(5) ఒడిబియ్యం ఆచారం దేనికి ప్రతీక?

(6) చార్లీచాప్లిన్ ఏ రస ప్రతిష్ఠాపనలో అద్వితీయుడు?

XI. క్రింది వానిలో ఒకదానికి లక్షణాలు తెలిపి ఉదాహరణతో సమన్వయించండి. 1×6=6

(1) చంపకమాల.

(2) మత్తేభము.

(3) ఆటవెలది.

XII. క్రింది ప్రశ్నలన్నింటికీ ఒక వాక్యంలో సమాధానములు వ్రాయండి. 6×1=6

(1) ప్రాస అనగా నేమి?

(2) ప్రతి పాదంలో 19 అక్షరాలుగల పద్యమేది?

(3) కందపద్యానికి బేసి స్థానంలో ఏగణముండరాదు?

(4) సీస పద్యాన్ని పఠనాసౌలభ్యం కోసం ఎన్ని అర్థపాదాలుగా విభజించారు?

(5) యతి మైత్రి లేనప్పుడు ప్రాసాక్షరానికి, యతీస్థానం తర్వాత అక్షరానికి జరిగే మైత్రిని ఏమంటారు?

(6) ప్రతీ పాదంలో వరుసగా ఒక సూర్యగణం, రెండు ఇంద్రగణాలు, రెండు సూర్యగణాలుంటే ఆ పద్యాన్నేమంటారు?

XIII. క్రింది వానిలో ఒకదానికి లక్షణాలు తెలిపి ఉదాహరణతో సమన్వయించండి. 1×6=6

(1) లాటానుప్రాస.

(2) ఉపమాలంకారము.

(3) స్వభావోక్తి అలంకారము.

**XIV.** క్రింది ప్రశ్నలన్నింటికీ ఒక్క వాక్యంలో సమాధానాలు వ్రాయండి. 6×1=6

(1) అలంకారాలు ఎన్ని రకములు?

(2) 'హర్షభాసురర సురభి' ఇందులో గల అలంకారమేది?

(3) గోరంతను కొండంతలుగా వర్ణిస్తే ఏ అలంకారమౌతుంది?

(4) ఉపమేయానికి, ఉపమానానికి అభేదం చెప్పినట్లయితే ఏ అలంకారమౌతుంది?

(5) హారతిపళ్ళెం-గుజ్జుపుకళ్ళెం-తలుపుగొళ్ళెం ఈ వాక్యాలలో గల అలంకారమేది?

(6) ఒకటిగానీ, అంతకంటే ఎక్కువ హల్లులుగానీ అనేకసార్లు ఆవృత్తి అయినట్లయితే ఏ అలంకారమౌతుంది?

**XV.** ఈ క్రింది పేర్కొన్న పదాలు ఆధారంగా చేసుకొని వైద్యునితో సంభాషణ వ్రాయండి.1×6=6

(కబడ్డీ ఆడడం-దెబ్బతగలడం-నొప్పి-ఫస్ట్ ఎయిడ్-మందులు-కాపడం-పథ్యం)

**XVI.** (అ) క్రింది ప్రశ్నలకు **ఒక్క** వాక్యంలో సమాధానాలు వ్రాయండి. 5×1=5

(1) క్రియ అంటే ఏమిటి?

(2) నామవాచక గుణాలను తెలియజేసే వాటినేమంటారు?

(3) 'అక్కడ' అన్నది ఏ భాషాభాగం?

(4) అవ్యయానికి ఒక ఉదాహరణ ఇవ్వండి.

(5) రాణి మంచి తెలివిగల పిల్ల - వాక్యంలోని విశేషణమేమిటి?

(ఆ) క్రింది ప్రశ్నలకు **ఒక్క** వాక్యంలో జవాబు వ్రాయండి. 5×1=5

(1) 'పిల్లలు అల్లరి చేసినాడు' ఈ వాక్యంలో ఏ దోషముంది?

(2) 'జ్ఞానం'ను 'గ్యానం'గా పలకడంలోని ఉచ్చారణ దోషం ఏమిటి?

(3) భావదోషానికి ఒక ఉదాహరణ ఇవ్వండి.

(4) 'హరిచ్చంద్రుడు' అనే మాటకు సరైన రూపం ఏమిటి?

(5) వాక్య దోషాలు ఎన్ని రకాలు?